సిరులు కురిపిస్తున్న సన్నవడ్లు

సన్న రకం వడ్లు పండించిన రైతుల ముఖంలో పట్టరాని సంతోషం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం వడ్ల కొనుగోళ్లకు కూడా ప్రభుత్వం అనుమతినిచ్చింది. దొడ్డు రకం వడ్లకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర కంటే సన్న రకం వడ్లకు క్వింటాల్ ఒక్కంటికి అదనంగా ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తోంది. దీంతో సన్న రకం వడ్లు పండించిన రైతులు ఆనందంగా ఉన్నారు.

- కోహెడలో తొలి కొనుగోలు కేంద్రం
- వెయ్యి క్వింటాళ్ల కొనుగోళ్లు
- క్వింటాలుకు రూ.500 బోనస్
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు


సన్న రకం వడ్లను పరిశీలిస్తున్న విస్తరణ అధికారి ప్రణీత

కోహెడ(హుస్నాబాద్): జిల్లా వ్యాప్తంగా కోహెడ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో సన్నవడ్ల కొనుగోళ్లు చేపట్టారు. ఇప్పటికి 16మంది రైతుల నుంచి సుమారు వెయ్యి క్వింటాళ్ల సన్న రకం వరిధాన్యం కొనుగోలు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 27గ్రామాలకు చెందిన రైతులు కోహెడ కేంద్రంలో సన్న వరిధాన్యం విక్రయిస్తున్నారు. ఆయా గ్రామాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు సైతం సన్న రకానికి రూ.500 బోనస్ చెల్లింపుపై రైతులకు వివరిస్తున్నారు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు ముమ్మరంగా తరలిస్తున్నారు.

కొలతలతో గుర్తింపు

సన్న వరి ధాన్యంగా గుర్తించేందుకు ప్రభుత్వం నిర్ధేశించిన కొలతల ప్రకారం ధాన్యం ఉండాల్సి ఉంది. సన్న వరిధాన్యం ఒక విత్తనం పొడవు 6మీల్లి మీటర్లు. అడ్డం 2మీల్లి మీటర్లు మొత్తం భాగించగా 2.5 మీల్లిమీటర్లకు ఎక్కువ కొలతలతో విత్తనం ఉంటేనే సన్న వరి ధాన్యంగా గుర్తించి కొనుగోలు చేస్తున్నారు.

సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలి



ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం సంతోషంగా ఉంది. సన్న రకం వరి పంటకు దిగుబడిలో వ్యత్యాసం ఉంటుంది కాబట్టి విత్తనాలకు కూడా సబ్సిడీ ఇవ్వాలి. ధాన్యాన్ని జల్లెడ పట్టకుండానే కొనుగోలు చేయాలి. ధాన్యాన్ని జల్లెడ పట్టడంతో అదనపు ఖర్చుల భారం పడుతోంది.

– పేర్యాల నర్సింగరావు, రైతు కోహెడ

అవగాహన కల్పిస్తున్నాం..



యాసంగిలో కూడా సన్న రకం వరిసాగు చేయాలని గ్రామాలలో విస్తరణ అధికారులతో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని రైతులకు వివరిస్తున్నాం. రైతులను ప్రోత్సహిస్తూ.. సన్న రకం వరి విత్తనాలు కొనుగోలు చేసేవిధంగా కృషి చేస్తున్నాం.

– ప్రణీత, వ్యవసాయ విస్తరణ అధికారి

మున్సిపల్ భవనానికి లక్ష్మీకాంతారావు పేరు

మంత్రి పొన్నం ప్రభాకర్


నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: కొత్తగా నిర్మించిన మున్సిపల్ భవనానికి మాజీ ఎమ్మెల్యే బొప్పరాజు లక్ష్మీకాంతారావు పేరును సూచించామని, పాలకవర్గం ఆమోదం తెలపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కొత్తగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ అభివృద్ధికి బొప్పరాజు లక్ష్మీకాంతారావు కీలక పాత్ర పోషించారన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలోనే హుస్నాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలుగా ఏర్పడ్డాయని తెలిపారు. పాత మున్సిపాలిటీ భవనంలో పోస్టాఫీస్, సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను తీసుకురావాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చుకోవాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయం శాఖ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగం.. వ్రత శోభితం


వ్రతమాచరిస్తున్న దంపతులు

వర్గల్(గజ్వేల్): శ్రీసత్యనారాయణస్వామి వార్షికోత్సవాలతో నాచగిరి అలరారింది. కార్తీక సామూహిక వ్రతాలతో భక్తిపారవశ్యం అలముకున్నది. ఉత్సవాల్లో భాగంగా గురువారం అర్చకులు రమాసహిత సత్యనారాయణస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మరోవైపు కార్తీక మాసం చివరివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకున్నారు. ఈఓ అన్నపూర్ణ నేతృత్వంలో ఆలయ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. కార్తీక సహస్రదీపోత్సవంలో భాగంగా మహిళలు ఓం కారం, స్వస్తిక్, శివలింగాకృతులలో జ్యోతులు వెలిగించారు.


సత్యదేవుని కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

క్లుప్తంగా

మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు: ఎంపీడీఓ


నర్సరీని పరిశీలిస్తున్న రామ్మోహన్

మద్దూరు(హుస్నాబాద్): నర్సరీలల్లో మొక్కలు పెంచేందుకు తర్వలోనే అన్ని ఏర్పాట్లు చేయనున్నామని ఎంపీడీఓ రామ్మోహన్ చెప్పారు. దూల్మిట్ట మండలంలోని తోర్నాల, బెక్కల్ గ్రామాల్లోని నర్సరీలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో నిర్వహించనున్న వన మహోత్సవానికి గ్రామంల్లోని నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం పంచాయతీలో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్, మహేందర్ పాల్గొన్నారు.

‘ఆయిల్ పామ్’తో అధిక లాభాలు


ఆయిల్ పామ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఏఓ వసంతరావు సూచించారు. జగదేవ్‌పూర్‌లో రైతు సైదులు సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ సాగును, అంతరపంటగా సాగు చేస్తున్న కంది పంటను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు ఆరు వందల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోందన్నారు. నాలుగో సంవత్సరం నుంచి పంట చేతికి అందుతుందని, కంది, పత్తి, మొక్కజొన్న, కూరగాయలను అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, ఏఈఓ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల తనిఖీ


కూరగాయలను పరిశీలిస్తున్న అధికారులు

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలోని కేజీబీవీతో పాటు తెలంగాణ మోడల్ హాస్టల్‌ను తహసీల్దార్ హరికిషన్, డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్, ఎంపీడీఓ గంగుల గణేశ్‌రెడ్డి, ఎంఈఓ ప్రవీణ్‌బాబు, మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించారు. కేజీబీవీ విద్యార్థులను పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా వైద్య పరీక్షలు నిర్వహించారు. చలికాలంలో విద్యార్థులు తీసుకునే జాగ్రత్తలపై దృష్టి సారించాలని అధికారులు ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలతను ఆదేశించారు.

ఐక్యతతోనే రాజ్యాంగ పరిరక్షణ


మాట్లాడుతున్న రాజేశ్

కోహెడరూరల్(హుస్నాబాద్): భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మాలలంతా ఐక్యంగా ఉండాలని రాజేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీరాములపల్లి, బస్వాపూర్‌లో మాల మహానాడు నాయకులతో నియోజకవర్గ కన్వీనర్ ఆరె అశోక్ ఆధ్వర్యంలో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ దళిత, గిరిజన, బహుజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర మాలలదే అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జన సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి నరసయ్య, శ్రీనివాస్, రాజమౌళి, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

గజ్వేల్: ములుగు బండమైలారం సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

ప్రజల చిరకాల కోరిక ‘చేర్యాల’


పోరు దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

- రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి
- పోరు దీక్షలో బీజేపీ జిల్లా నేత సురేశ్‌గౌడ్

చేర్యాల(సిద్దిపేట): ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేశ్‌గౌడ్ అన్నారు. స్థానిక అంగడి బజారు వద్ద డివిజన్ ఏర్పాటు కోరుతూ గురువారం నిర్వహించిన పోరు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలను కలిపి చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకుడు కొత్తగా జిల్లా ప్రస్తావన తేవడం సరికాదని, గతంలో స్థానిక నాయకుల కారణంగానే చేర్యాల నియోజకవర్గం పోయిందని విమర్శించారు. జిల్లా మార్పు సాకుతో డివిజన్ రాకుండా అడ్డుపడే కుట్రలు జరుగుతున్నాయన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ ఏర్పాటు చేయకపోతే అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. దీక్షలో పార్టీ నేతలు ఉమారాణి, లక్ష్మారెడ్డి, రాందాసు, సత్యవర్ధన్, పాండు, నాగరాజు, సంతోష్, ఉమ, సంజీవరెడ్డి, భిక్షపతిరెడ్డి, సిద్దారెడ్డి, భిక్షపతినాయక్, బాల్‌నర్సయ్య, సంజీవులు, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివస్ స్ఫూర్తితో ప్రభుత్వాన్ని ఎండగడతాం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: కేసీఆర్ దీక్ష దివస్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడతామని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాలకు లెక్క చేయకుండా తెలంగాణ కోసం కేసీఆర్ ఆమరణ దీక్షకు కూర్చున్న నవంబర్ 29వ తేదీ చరిత్రలో నిలిచిపోయిందని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నేడు కాంగ్రెస్ ఆరాచక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు పంగ మల్లేశం, దేవీ రవీందర్, బెండె మధు, నవాజ్‌మీరా, కృష్ణారెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నూను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి

టీఎస్ యూటీఎఫ్ నేతలు


నిరసన వ్యక్తం చేస్తున్న కేజీబీవీ టీచర్లు

మిరుదొడ్డి(దుబ్బాక): కేజీబీవీ ఉపాధ్యాయ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్(తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్)మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బద్దిరాజు, ఎం.కృష్ణ డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక కేజీబీవీలో భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ ఆర్సీలు, ఎస్ఓ యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాల్లో వెంటనే చిల్డ్రన్ కేర్ టేకర్‌ను నియమించాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలను దశల వారీగా చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి స్వర్ణలత, సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు శ్యామల, కీర్తి, శ్రవంతి, భాగ్యమ్మ, ఊర్మిళ పాల్గొన్నారు.

జేసీబీ యజమానిపై కేసు

కొమురవెల్లి(సిద్దిపేట): కిష్టంపేటలో ఇటీవల తాడిచెట్లను తొలగించిన జేసీబీకి చెందిన యజమానిపై కేసు నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో గురువారం గౌడ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ గ్రామానికి చెందిన కొంత మంది రైతుల సహకారంలో రాంసాగర్ గ్రామానికి చెందిన శేఖర్ తన జేసీబీతో తాడి చెట్లను తొలగించాడన్నారు. వెంటనే అతడిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తప్పిదాలు ఉండొద్దు

డీఎల్‌పీఓ మల్లికార్జున్


రికార్డులు పరిశీలిస్తున్న మల్లికార్జున్

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట గ్రామ పంచాయతీని డీఎల్‌పీఓ మల్లికార్జున్ గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రవిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ శ్రీరాములు, ఎంపీఓ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో వేములవాడ ఈఓ


మల్లన్నను దర్శించుకుంటున్న వినోద్

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లన్నను వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ వినోద్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

దుబ్బాక: మండల కేంద్రమైన తొగుటలో రామాలయం పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గురువారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామ శివారు పోచమ్మ గుట్టపై ఆలయం నిర్మించేందుకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణంలో రామాలయం ముంపునకు గురైందని, మంత్రి కొండా సురేఖను కలుస్తామని చెప్పారు. యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే సేవలు వెలకట్టలేనివి


సిద్దిపేటకమాన్: నివాళులర్పిస్తున్న నాయకులు

బీసీ, దళిత సంఘాల నాయకులు

సిద్దిపేటకమాన్/హుస్నాబాద్/దుబ్బాకటౌన్/గజ్వేల్: మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు వెలకట్టలేనివని పూలే ఫౌండేషన్ కార్యదర్శి నాగరాజు, బీసీ, దళిత సంఘం నాయకులు వెంకట్, నవీన్, కుమారస్వామి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి గురువారం పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులలో పూలే ఎంతో ముఖ్యుడన్నారు. మహిళలు కూడా విద్య నేర్చుకోవాలని, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వెంకట్, నవీన్‌గౌడ్, కుమారస్వామి, కిరణ్, పాపయ్య, సుమన్, శ్రీనివాస్, కిషోర్, రాజు, చంద్రం, భూపాల్‌రెడ్డి, పూర్ణచందర్, భూపాల్, నగేశ్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ పూలేను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, చందు, ఎండీ హుస్సేన్, వీరన్న యాదవ్, యాదవ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో రాయపోల్ ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు పుట్ట రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు నవీన్, విజ్ఞాన్, చాణక్య, నిఖిల్, వెంకటేశ్, కనకయ్య, రాజు, యాదగిరి, శ్రీకాంత్, చంద్రయ్య, బాలయ్య, పోచయ్య తదితరులు నివాలర్పించారు. గజ్వేల్ టీపీటీఎఫ్ జోన్ కార్యాలయంలో జోన్ కన్వీనర్ జె.శ్రీనివాస్, నాయకులు సత్తయ్య, నర్సయ్య, నాగరాజు, విద్యాసాగర్, రాజనర్సింహ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తిరుగులేని సంస్థ భారతి సిమెంట్

టెక్నికల్ సర్వీసెస్ మేనేజర్ సునీల్


వాస్తు నిపుణులతో సునీల్ తదితరులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని శక్తిగా భారతి సిమెంట్ నిలుస్తోందని, ఆ సంస్థ టెక్నికల్ సర్వీసెస్ మేనేజర్ సునీల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శివసాయి ఐరన్ డిపోలో గురువారం వాస్తు నిపుణుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతూ సిమెంట్‌రంగంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న వికాట్ గ్రూపునకు చెందిన భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసిందన్నారు. ఈ గ్రూప్ కంపెనీస్ ప్రపంచంలో 12 దేశాలలో విస్తరించి ఉన్నాయని చెప్పారు. భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణాలకు ఎంతో ఉపయోగపడుతుందని, వినియోగదారులకు ఉచితంగా సాంకేతిక సహాయం అందజేస్తామని తెలిపారు. స్లాబ్ కాంక్రీట్ సమయంలో భారతి సిమెంట్ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారని తెలియజేశారు. సమావేశంలో చీఫ్ మేనేజర్ మార్కెటింగ్ సతీశ్‌కుమార్, జూనియర్ అధికారి తిరుపతి, డీలర్ శ్రీకాంత్ రెడ్డి, వాస్తు నిపుణులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పరామర్శ



మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నక్క లింగమ్మ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మిరుదొడ్డి, భూంపల్లి మాజీ సర్పంచ్‌లు రోశయ్య, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

◆ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వండి

సిద్దిపేటకమాన్: తన కష్టాన్ని గుర్తించి సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆమె మాట్లాడుతూ ఏడేళ్లుగా పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చానన్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, నియోజక వర్గ ఇన్‌చార్జి హరికృష్ణను కలిసి కోరినట్లు చెప్పారు. సమావేశంలో రజని, కవిత, శారద తదితరులు పాల్గొన్నారు.

◆ ఒకటిన సీపీఎం జిల్లా మహాసభలు

మద్దూరు(హుస్నాబాద్): గజ్వేల్‌లో వచ్చే నెల ఒకటిన సీపీఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ తెలిపారు. గురువారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, భైరాన్‌పల్లి, బెక్కల్, తోర్నాల గ్రామాల్లో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్, పోతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ ఉద్యోగాలపై అవగాహన

దుబ్బాక: విద్యార్థులు దేశ రక్షణలో భాగస్వాములు కావాలని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ ప్రతినిధి నీల చంద్రం సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిపథ్ స్కీమ్ ద్వారా ఆర్మీలో చేరాలని కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు గజ్వేల్‌లోని తమ అకాడమీని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకాడమీ నిర్వాహకుడు షఫీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

◆ రోటరీ క్లబ్ ముందంజ

గజ్వేల్: సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందని క్లబ్ అధ్యక్షుడు సామల నర్సింహారెడ్డి అన్నారు. ములుగులో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం రోటరీ క్లబ్ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి సాయిరెడ్డి, ఆయా విభాగాల క్లబ్ చైర్మన్‌లు కర్ణాకర్ రెడ్డి, జగదీశ్వర్, బాబుగౌడ్, చంటి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ డ్రైనేజీ పునరుద్ధరణ చర్యలు



సిద్దిపేటజోన్: చెత్తా, చెదారం, మట్టి పేరుకుపోయిన డ్రైనేజీల పునరుద్ధరణ పనులను మున్సిపల్ అధికారులు ముమ్మరంగా చేపట్టారు. వర్షపునీటి ప్రవాహానికి అంతరాయంగా ఉన్న సిటిజెన్స్ క్లబ్ ప్రాంతంలో జేసీబీ సహాయంతో డ్రైనేజీలో ఉన్న చెత్త, సిల్ట్‌ను తొలగించారు. ఆ పనులను మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పర్యవేక్షించారు. ఆయనతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీశ్, మున్సిపల్ ఇంజనీర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

◆ అపరిచితులపై అప్రమత్తం

నంగునూరు(సిద్దిపేట):అపరిచితులపై అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని షీటీమ్ ఏఎస్ఐ కిషన్ విద్యార్థులకు సూచించారు. గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం రమేశ్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, మమత, వీణాకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ నియామక పత్రం అందజేత

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పెద్ద తండాకు చెందిన గుగులోతు రాంబాబునాయక్ అఖిల భారత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్‌భాస్కర్ గురువారం నియామక పత్రం అందజేశారు.